# జీహెచ్ఎంసీలో పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు భరోసా

**ఏఎం న్యూస్, హైదరాబాద్,సెప్టెంబర్8:**
గ్రేటర్‌లోని 25 వేల మంది పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా జీహెచ్ఎంసీ త్వరలోనే మానవీయ కోణంలో కీలకమైన నిర్ణయం తీసుకోనుంది. ఇటీవల ప్రమాదాలు జరుగుతూ కార్మికులు మరణిస్తోన్న సంఘటనలు వరుసగా జరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు..ఒక్కో కార్మికులకు రూ. 30 లక్షలు అందేలా భీమా చెల్లింపులు చేసే గొప్ప ఆలోచన చేస్తోంది. తాజా గణేష్ నిమజ్జనోత్సవంలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కార్మికురాలు రేణుక కుటుంబాన్ని ఆదుకునే ఉద్దేశ్యంతో కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ఈ ఆలోచన చేశారు. ఇప్పటికే మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో చర్చించిన కమిషనర్ ..త్వరలో జరిగే స్టాండింగ్ కమిటీలో నిర్ణయం తీసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది.
వారు వస్తేనే రోడ్లు శుభ్రం...ప్రాణాలకు సంకటం.. కోటి మందికి పైగా జనాభా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 25 వేల మంది పారిశుధ్య కార్మికులు నిత్యం నగరాన్ని శుభ్రం చేస్తుంటారు. తెల్లవారు జామునే రోడ్లపైకి వచ్చి రోడ్లతోపాటు, వీధులను, కాలనీలను శుభ్రం చేస్తుంటారు. వారు అలా శుభ్రం చేశాక నగర ప్రజలు వారి వారి పనుల మీద బయటకు వెళుతుంటారు. ఇదంతా ఓకే అనుకున్నా...వారు విధులు నిర్వహిస్తోన్న క్రమంలో ఎక్కడి నుంచి సడన్‌గా వస్తుందో వాహనం తెలియదు గానీ...వారిని ఢీకొట్టి వారి ప్రాణాలను తీస్తోంది. ఇటీవల ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతున్నాయి.
ఇక గత ఆదివారం రెండో రోజు జరుగుతోన్న గణేష్ నిమజ్జనం సందర్భంగా బషీర్‌బాగ్ ఏరియాలో రోడ్లను శుభ్రం చేస్తూ రేణుక అనే కార్మికు రాలు టస్కర్ వాహనం ఢీకొట్టడంతో ప్రాణాలు కోల్పోయింది. ఈ తరుణంలో వెంటనే హాస్పిటల్‌కు తరలించగా...ఆమె అప్పటికే చనిపోయింది. విషయం తెలుసుకున్న కమిషనర్ ఆర్ వీ కర్ణన్...హాస్పిటల్‌కు చేరుకుని ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఒక కార్మికురాలి భౌతికకాయానికి స్వయంగా కమిషనర్ వచ్చి నివాళులు అర్పించడం దాదాపుగా ఇదే మొదటిసారి అని కార్మికులు చెబుతున్నారు. ఇక అంతటితో ఆగని కమిషనర్.. భీమా ద్వారా జీహెచ్ఎంసీ నుంచి రూ. 8 లక్షలు, మేయర్ నుంచి రూ. 2 లక్షలు ఇప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. వాటిని ఆమె ఇద్దరు పిల్లలపై ఫిక్సడ్ డిపాజిట్ చేయనున్నారు.
25 వేల కుటుంబాలకు చేయూత.. ఇక రేణుక సంఘటన, అంతకు ముందు వరుస ఘటనల నేపథ్యంలో కమిషనర్ కర్ణన్ తీవ్ర మనస్తాపానికి గురయినట్లు తెలిసింది. అందుకే ఇలాంటి వేలాది కుటుంబాలు రోడ్డునపడకుండా ఉండేందుకు కీలకమైన



నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ ద్వారా ప్రతి కార్మికులకు రూ. 30 లక్షలు భీమా చెల్లించేలా ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఈ విషయంపై ఇప్పటికే మేయర్‌తో సైతం సంప్రదించినట్లు తెలిసింది. ఇందుకు మేయర్ సైతం సమ్మతి తెలపడంతో..త్వరలోనే జరుగునున్న స్టాండింగ్ కమిటీ సమావేశంలో దీనిపై కిలకమైన నిర్ణయం తీసుకోనున్నారు. ఇది అమలైతే గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న 25 వేల మందికి పైగా పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు చేయూత ఇచ్చినట్టే.

# అంగరంగా వైభవంగా తెలుగు భాష దినోత్సవ, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**ఏఎం న్యూస్, వరంగల్ సెప్టెంబర్ 8 :**
Saudi Arabia రియాద్‌లో 5th SEp 2025 Friday అంగరంగా వైభవంగా తెలుగు భాష దినోత్సవ మరియు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సౌదీ అరేబియా TElugu అసోసియేషన్ (SATA) అద్వర్యంలో సక్సెస్ ఇంటర్నే షనల్ స్కూల్ ప్రాం గణంలో విజయవం తంగా నిర్వ యిం చబడ్డాయి, ఈ కార్యక్రమంలో సాటా ఫౌండర్ మల్లేష్లే , ముఖ్య అతిథులు సక్సె స్ ఇం టర్నే షనల్ స్కూల్ మాసూద్ మరియు రియాద్ అధ్య క్షులు శ్రీనివాస్ మచ్చ, Vice Prsident Mohammed Noorddin (Warangal) మాట్లాడుతూ సౌదీ అరబియా ఉండి మన తెలుగు వారు అందరము కలిసి తెలుగు భాష దినోత్సవ మరియుఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనం దకరం . వివిధ ప్రాం తాల అధ్యక్షులు – యాం బు అధ్య క్షులు కాశీరాజు, జెడ్డా అధ్య క్షులు అంజాద్, ఈస్ట్ర న్ర రీజియన్ అధ్య క్షులు తేజ, TASA ఫౌం డర్ స్వా మి పాల్గొని వేడుకను విజయవంతం చేసారు. రియాద్ లో పది సం వత్సరాలు పై బడి విద్య సేవలు అందిం చిన ఉపాధ్యాయులకు గౌరవ సత్కారం, మెమొంటో బహుకరణ జరూపుకున్నాం . మరియు రియాద్ కోర్ టీం సభ్యు లు,శర్వా ణి విద్యా ధరణి, కోకిల, ప్రీ తి, Lokesh , సింగ్ నరేష్, శహబాజ్ అహ్మ ద్, మహమ్మ ద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిథున్ సురేష్, ముదిగొం డ శంకర్, వీరవల్లియోగేశ్వరా రావు, మురళి క్రి ష్ణ బూసి, నయీమ్, అయాజ్, ముజామిలుద్దీన్ , ఇలియాస్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణ నగర్ మెయిన్ గణేష్ లడ్డును 78000లకు సొంతం చేసుకున్న కనకరాజు

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**
వినాయక నవరాత్రులలో భాగం గా శ్రీ కృష్ణ నగర్ ( జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని) లో శ్రీ కృష్ణ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ అద్వర్యం లో కమిటీ సభ్యుల చే భారీ వినాయక మండపం ( గత 35 ఏళ్ల నుండి నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ) ఎ బ్లాక్ లో ఏర్పాటు చేసి శ్రీ కృష్ణ నగర్ ప్రధాన పంతులు కృష్ణమాచారి చే వినాయకునికి ప్రతి రోజు భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ , కమిటీ సభ్యులు పూజలో పాల్గొంటూ వినాయకుని ఆశీర్వాదం తీసుకున్నారు 11 వ రోజు వినాయక నిమజ్జానికి తరలించే క్రమంలో ఇన్ని రోజులు (11) ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుని చేతిలో ఉన్న లడ్డును వేలం పాట వేశారు కమిటీ సభ్యులు. ఈ వేలం పాటకు కమిటీ సభ్యులతో పాటు స్థానికులు పాల్గొన్నారు 1000 రూపాయలతో మొదలైన దేవుని పాట క్రమక్రమంగా పెరిగి భక్తులు పోటీ పడి చివరకు 45 ఎల్ల నుండి టైలర్ వృత్తిలో ఉన్న వాణి టైలర్స్(ఎబ్లాక్‌లో ఉన్న)ఓనర్,వినాయక భక్తుడు ఎ.కనక రాజు 78000/ వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు కమిటీ సభ్యులు ఆర్. వేణుగోపాల్, ఈ ఎల్ రామయ్య, ఎస్.నారాయణ, శ్యాం బాబు, వి.కనకయ్య గౌడ్, శాసనాల గాలయ్యతో పాటు ఇతర (శ్రీకృష్ణ నగర్ ఉన్న ఆలయాల) ఆలయాల కమిటీ సభ్యులు, మురళి రెడ్డి, శివ కుమార్, శాసనాల సురేష్ ,పాల్గొని కనకరాజుకి ప్రత్యేక శాలువాతో ఘనంగా సన్మానించి జై బోలో గణేష్ మహారాజ్‌కి అనే భక్తి పిలుపుతో, బ్యాండ్ తో వినాయక మండపం నుండి వారి షాప్( వాణి టైలర్స్) వరకు తీసుకొని వెళ్లారు ఈ సందర్భం గా లడ్డును వేలం పాటలో పాడుకున్న కనకరాజు మాట్లాడుతూ నేను ఇంతకు ముందు రెండు సార్లు ( మొదటి సారి 17500, రెండవ సారి 27500)ఈ వినాయక చేతిలోని లడ్డును సొంతం చేసుకున్నాను మా ఆర్థిక పరిస్థితి మెరుగ్గా అయ్యిందని అన్నారు ఈ సారి 3 వ సారి (2025) నేను వినాయక లడ్డును( 78000) కి సొంతం చేసుకోవటం వినాయకుని ఆశీర్వాదం అన్నారు నా శ్రీమతి పేరు ఎ, దుర్గా అని,నాకు ఇద్దరు కుమార్తెలు (శిరీష, ఇంద్రా కుమారి) అని తెలిపారు.



# త్వరలో జరగబోయే ఛలో భువనగిరి సభను విజయవంతం చెయ్యండి: జాజుల శ్రీనివాస్ గౌడ్

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**




జాజుల శ్రీనివాస్ గౌడ్ (జాతీయ అధ్యక్షులు, బి సి సంక్షేమ సంఘం) అద్వర్యం లో బి సి సంఘాల అతి ముఖ్య సమావేశం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమక్షం లో సోమవారం ముఖ్య నాయకుల మధ్య నిర్వహించారు ఈ సందర్భం గా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీ ఉద్దేశించి బి సి రిజర్వేషన్ లు పెంచిన తరువాత నే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు భువన గిరి (ఖిల్లా)లో దసరా పండుగ తరువాత లక్షలాది మంది తో రాజకీయ యుద్ధభేరి మహా సభ( బి సి సభ)ను ఏర్పాటు చేస్తున్నాం అని మీడియా సమావేశం లో వెల్లడించారు బి సి లకు దోస్తులెవరో,ద్రోహులెవరో తెలుసుకోవాలని బి సి లను కోరారు అందరు శాకాహారులే, రొయ్యల గుట్ట మాయం అయ్యిందనే చందం గా ప్రస్తుత పాలన ఉందని అన్నారు భువన గిరి తెలంగాణ ఉద్యమానికి పురుడు పోసిందని అటువంటి భువనగిరి లో త్వరలో జరిగిపోయే (బి సి )రాజకీయ యుద్ధభేరి సభకు తెలంగాణ రాష్ట్రంలో ని బి.సి. లందరూ అధిక సంఖ్యలో పాల్గొనీ సభను విజయవంతం చేయాలని,త్వరలో సభ గురించిన తేదీని ముఖ్య నాయకులతో చర్చించి ప్రకటిస్తామని తెలిపారు ఈ సమావేశం లో బి సి సంఘాల ముఖ్య నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్య కర్తలు పాల్గొన్నారు.

### యాదగిరిగుట్టలో తన కుమారుడి

# జ్ఞాపకార్థం డ్రెస్ కోడ్ బహుకరణ

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 08 ఏ ఎం న్యూస్:**



పట్టణంలోని లంబోదర యూత్ గణనాథుడి నిమర్జన వేడుకల్లో యాదగిరిగుట్ట స్వర్గీయ దార శ్రవణ్ జ్ఞాపకార్థం యూత్ సభ్యులకు నలభై కూడ్తా పైజమాలు బహుకరించిన దార బాబు, ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా యూత్ అధ్యక్షులు ఏలిగేటి దీపక్ ప్రఘడా సానుభూతి తెలిపారు,ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్ గౌడ్,మాట్లాడుతూ లంభోదర యూత్ కమిటీకీ ప్రతి కార్యక్రమానికి ఎల్లవేళలా ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గుండు నర్సింహా గౌడ్,యూత్ సభ్యులు, చంద్రగిరి, రాంచందర్, ఐలయ్య, కుతాడి అఖిల్, శంకర్, పాషా పాల్గొన్నారు.


స్వర్గీయ దార శ్రవణ్ (ఫైల్ ఫోటో)

# కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

– మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**ఏఎం న్యూస్, హైదరాబాద్,సెప్టెంబర్8:**
కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం) గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తు చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు– ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు– ఎటువైపో చెప్పాలని పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్‌కుప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మకై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

## లంబోదర అసోసియేషన్ గణనాథుడి నిమర్జనం వేడుకలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుల్లపల్లి భరత్ గౌడ్

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 08 ఏ ఎం న్యూస్ :**
పట్టణంలోని లంబోదర యూత్ గణనాథుడి నిమర్జన వేడుకల్లో యాదగిరిగుట్ట మాజీ కౌన్సిల్లర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి భరత్ గౌడ్, మాట్లాడుతూ లంభోదర యూత్ కమిటీకీ ప్రతి కార్యక్రమానికి ఎల్లవేళలా ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గుండు నర్సింహా గౌడ్,యూత్ సభ్యులు, ఎలిగేటి దీపక్,చంద్రగిరి,రాంచందర్,ఐలయ్య,కుతాడి అఖిల్,శంకర్,పాషా,పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్ (సోమాజిగూడ)లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నుమాస్ మొహమ్మద్

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**



భారత ప్రధాని నరేంద్ర మోడీ విధి విధానాల్లో భాగంగా పత్తి రైతులకు జరిగిన అన్యాయం గురిం చిన విషయమై తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సోమాజిగూడలో ఉన్న ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నుమాస్ మొహమ్మద్. ఈ మీడియా సమావేశంలో నుమాస్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపుల ఒత్తిడికి లొంగి అమెరికా పత్తి పై 11 పర్సెంట్ దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన మోడీ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు రైతు వ్యతిరేకంగా తీసుకున్న ఈ విధానం పట్ల దేశ పత్తి రైతులకు నేరుగా ద్రోహం చేస్తుంది అని అన్నారు ఈ కార్య క్రమంలో భరత్( సోషల్ వర్కర్), ఆయజ్(సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు),ఆ మోది(హైదరాబాద్ స్పోక్స్ పర్సన్),ఉమర్ ఖాన్(యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్) పాల్గొన్నారు ఆయజ్ (సంగారెడ్డి కాంగ్రెస్ లీడర్) మాట్లాడుతూ ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, ఇది నైతిక చరిత్రాక ద్రోహం అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్ ఎన్ నగర్‌లో 45000 వేల రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్న గడ్డం రజినీకాంత్ ఆనంద్

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**



వినాయకుని చేతిలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదం తీసుకుంటే మంచిది అని తీసుకున్న వారి కుటుంబ పరిస్థితులు మెరుగు పడి వారి కుటుంబ సభ్యులు సుఖ సంతోషలతో ఉంటారని పురాణాలలో పండితులు చెప్పిన విషయాన్ని మన పెద్దలు ఆచరించి మనకు చెపుతున్నారు వినాయక నవ రాత్రుల లో భాగం గా జూబ్లిహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని ఎల్. ఎన్.నగర్ లో భజరంగ్ దల్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 9 రోజులు వినాయకుని చేతిలో ఉన్న లడ్డు (ప్రత్యేక పూజలు అందుకున్న లడ్డును ) ను 9 వ రోజు వేలం వేశారు కమిటీ సభ్యులు. ఈ వినాయక లడ్డు వేలం లో గడ్డం రజినీకాంత్ ఆనంద్ పాల్గొని నువ్వా నేనా అనే రీతిలో వేలం పాటలో పాడి 45000/ రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నారు ఈ సందర్భం గా గడ్డం రజినీకాంత్ ఆనంద్ కి కమిటీ సభ్యులు శాలువాతో ఘనం గా సన్మానించారు ఇంటి వరకు (వినాయక మండపం నుండి) జై బోలో గణేష్ మహారాజ్ కి అనే భక్తి పిలుపుతో కమిటీ సభ్యుల సమక్షంలో గడ్డం రజినీకాంత్ ఆనంద్‌కి సాగనంపారు ఆనంద్ మాట్లాడుతూ వినాయక లడ్డును వేలం పాటలో గెలుచుకొనటం నాకు వినాయకుని ఆశీర్వాదం అన్నారు.

## రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన జి,శ్రీకాంత్ యాదవ్

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**



పుట్టిన రోజు ను గుర్తు పెట్టు కొని ముందుగా శుభా కాంక్షలు తెలపాలని పుట్టిన రోజు జరుపుకుంటున్న కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు చాలా మంది ఉంటారు ఒకప్పుడు దూర ప్రాంతాలలో ఉన్న వారు (సామాజిక మాధ్యమాలు అంతగా లేనప్పుడు )ఇన్లాండ్ లెటర్ ,పోస్ట్ కార్డ్ ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపే వారు. వారు సకాలం లో పోస్ట్ చేసినప్పటికీ పుట్టిన రోజు జరుపుకున్న మరుసటి రోజో, ముందు రోజు ఇన్లాండ్ లెటర్‌లు చేరుతుండేవి, ఇదంతా ఇందుకు చెపుతున్నాను అంటే డిజిటల్ రంగం వచ్చిన తరువాత ముందుగా శుభా కాంక్షలు (పుట్టిన రోజు,పెళ్లి రోజు, వగైరా) తెలిపే వారు( పుట్టిన రోజు జరుపుకొనే రోజు వారికి సందేశం మీడియా ద్వారా,సామాజిక మాధ్యమాల ద్వారా వెళ్లాలని కోరుకునే వారు దేశం లోనే చాలా ఎక్కువ మంది ఉన్నారు ఆ క్రమం లోనే 9/9/2025 పుట్టిన రోజు జరుపుకుంటున్న మాజీ పార్లమెంట్ సభ్యులు ఎం,అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు ప్రస్తుత రాజ్య సభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే ,ఎం,అనిల్ కుమార్ యాదవ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు ఎ ఎం న్యూస్ జూబ్లిహిల్స్ నియోజక వర్గ రిపోర్టర్ ద్వారా తెలిపారు అనిల్ కుమార్ యాదవ్ అభిమాని, సోషల్ వర్కర్ జి.శ్రీకాంత్ యాదవ్ ( సికింద్రాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ).

## వినాయకుని ఆశీర్వాదంగా 70116 రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్న నాగరాజు, ప్రసన్న దంపతులు

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**



సంగారెడ్డి జిల్లా రామచంద్ర పురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండు పడకల సముదాయం 1 (కె సి ఆర్ నగర్) లోని గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని చేతిలో ఉన్న అతి పవిత్రమైన ,నవ రాత్రులు లో పంతులు చే ప్రత్యేక పూజలు జరుపుకున్న లడ్డును కమిటీ వారు నిర్వహించిన వేలం పాటలో పాల్గొని నువ్వా నేనా అని పోటీపడి వినాయకుని ఆశీర్వాదం గా చివరకు 70116 రూపాయలకు బ్లాక్ 6 ఎ 410 ఫ్లాట్( ఫేస్1) దంపతులు నాగరాజు, ప్రసన్న(6 ఎ బ్లాక్ అధ్యక్షురాలు) పుణ్య దంపతులు, వినాయకుని చేతిలో ఉన్న లడ్డును ఎవరైతే దక్కించుకుటారో వారి కుటుంబాలు సంతోషం గా ఉంటాయని పురాణాలు చెప్పిన విధం గా,మన పూర్వీకులు,మన పెద్ద వారికి, వారు మనకి చెపుతూ వస్తున్నారు ఆ క్రమంలో నే నాగరాజు దంపతులు వినాయక చేతిలో లడ్డును దక్కించుకున్నారు మండపం వద్ద వినాయకుని కి ప్రత్యేక పూజలు చేసారు నాగరాజు, ప్రసన్న ( 6 ఎ బ్లాక్ అధ్యక్షురాలు) దంపతులు.వినాయక మండపం కమిటీ సభ్యులు నాగరాజు దంపతులకు ప్రత్యేక శాలువాతో ఘనం గా సన్మానించి బ్యాండ్ తో వినాయక మండపం ఉన్న గ్రౌండ్ నుంచి వారి నివాసానికి జై బోలో గణేష్ మహారాజ్ కి అనే భక్తి పిలుపులతో తీసుకొని వెళ్లారు ఈ సందర్భం గా నాగరాజు మాట్లాడుతూ గ్రౌండ్ లో ఉన్న వినాయక మండపం వద్ద జరిగిన వేలం పాటలో లడ్డును దక్కించుకోవటం వినాయకుని ఆశీర్వాదం అని అన్నారు.

### కొల్లూరి భరత్‌ను మరో పి.జే.ఆర్.అంటున్న

## రెండు పడకల సముదాయం 1&2 వాసులు..

**ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :**




పి జే ఆర్ అంటే తెలంగాణ లో చాలా మంది కి తెలుసు,( తెలియని వారు తక్కువ) కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని సేవలు అందించిన స్వర్గీయ పి .జే.ఆర్ . తన నియోజక వర్గంలో నే కాకుండా ఎక్కడినుంచి వచ్చిన వారికి సహాయం చేసి వారి బాగోగులు తెలుసుకునే గొప్ప నాయకుడు. ఆ కోవలోనే( ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాం అన్న రీతిలో)మాకు సహాయం చేస్తూ ( ఎవ్వరైనా చనిపోయిన,ఆరోగ్యం బాగా లేకున్న, మా సముదాయంలో ఉన్న స్కూల్ కి,విద్యా పరం గా అవసరమైన వివిధ రకాల సమస్యలు ఉన్న వారికి తన వంతు సహాయం చేస్తూ) వస్తున్నారు అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే కొల్లూరి భరత్ (సంగారెడ్డి జిల్లా రామచంద్ర పురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ 8 వ వార్డు మాజీ కౌన్సిలర్) అని రెండు పడకల సముదాయం (1&2) లోని వాసులు( యువకులు,మహిళలు,అందరూ, బ్లాక్ ప్రెసిడెంట్ లు ) ను మరో పి. జే .ఆర్ లాగా కొలుస్తూ ముందు ముందు రాజకీయ రంగం లో మరింత ఎత్తుకు(ఉన్నత స్థాయి) ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు రెండు పడకల సముదాయం (1 &2) వాసులు.

